

# మనం

చిత్తూరు | తిరుపతి

శనివారం 19, ఏప్రిల్ 2025

4 పేజీలు




# ఈనెల 19 న స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ..

**ఈ నెల ఇ -చెక్ అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలి..**

**షాపులు,ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించాలి**

**అన్ని శాఖలు సమన్వయం తో పనిచేసి విజయవంతం గా స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ను నిర్వహించండి: జిల్లా కలెక్టర్**

(చిత్తూరు,ఏప్రిల్18 మెన్ న్యూస్):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ను స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం గా ప్రకటించిందని,ఈ మాసం మూడో శనివారం పారిశుద్ధ్యం పరిశుభ్రతను పెంపొందించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ను అందరి భాగస్వామ్యం తో విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు..

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి మాసం మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల జిల్లా అధికారులు,ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు,ఎంపీడీఓల కు తమ దిశా నిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి మాసం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం జరుగుతున్నదని,ఏప్రిల్ మాసంలో మూడవ శనివారమైన 19 తేదీ న ఇ -చెక్ అనే ప్రధాన అంశం గా కార్యక్రమాలునిర్వహించాలనన్నారు. ఇ - చెక్ అంటే అని మున్సిపాలిటీలు,గ్రామీణ ప్రాంతాలలోని ఇల్లు దుకాణాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీ యూస్ చేయడం.ఇందుకు షాపులు, ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించాలనన్నారు. ఈ వేస్ట్ ని



సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందనన్నారు.

మన రోజు వారీ జీవితంలో స్వచ్ఛత అనేది భాగం కావాలనన్నారు. ఇ చెక్ అనే అంశం నకు సంబంధించిన పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ,వార్డు సచివాలయ పరిధిలో ప్రజా ప్రతినిధులు,ప్రజల భాగస్వామ్యం తో స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి శాఖ లో స్వర్ణ ఆంధ్రహ స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమాలను నిర్వహించాలని,ఇందుకు సంబంధించిన వివరాలను స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర యాప్ లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సమీక్షా సమావేశం నేడు



తిరుపతి, ఏప్రిల్ 19 మనం న్యూస్ : తిరుపతి నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల సమీక్షా సమావేశం నేడు (శనివారం) ఉదయం 10:00 గంటలకు ఉదయ్ ఇంటర్నేషనల్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ గారి ఆధ్వర్యంలో జరుగుతోంది.

ఈ సమావేశానికి పార్టీలోని కార్యకర్తలు, నాయకులు, పార్లమెంట్ మరియు రాష్ట్ర స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కమిటీల సభ్యులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అలాగే అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# చిరుత కేసులో రైతులను అరెస్టు చేస్తారా..!!

**ఫారెస్ట్ అధికారుల విడ్డూరం**

**నిరసనగా పొన్నూటిపాలెం రైతులు, మహిళలు ధర్నా**





మదనపల్లె/కురలకోట, ఏప్రిల్ 18, మనం న్యూస్ : ఉరికి చిక్కి నరకయాతన పడుతూ నిస్సహాయ స్థితిలో మృతి చెందిన చిరుత కేసులో స్థానికంగా ఉన్న రైతులపై ఫారెస్ట్ అధికారులు కేసు నమోదు చేయడం అంతటా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కలకలాన్ని రేపుతోంది. పొన్నూటి పాలెంకు చెందిన రెడ్డెప్ప రెడ్డి, వెంకటరమణారెడ్డి, గంగాద్రిపై ఫారెస్టు అధికారులు కేసు నమోదు చేసి శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వీరిపై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందని పరసర గ్రామాల వారు కూడా చెబుతున్నారు. దీంతో అధికారులు రైతులపై పెట్టిన కేసుకు నిరసనగా మదనపల్లె ఫారెస్టు కార్యాలయం వద్ద శుక్రవారం పెద్ద ఎత్తున మహిళలు, రైతులు ధర్నా నిర్వహించారు. ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసించారు. ఏ ఆధారాలను బట్టి రైతులపై కేసు నమోదు చేస్తారని మహిళా రైతు శ్రావణి నిలదీశారు. వదిలిపెట్టకపోతే పురుగుల మందు తీసుకుని ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు. రైతులపై కేసు నమోదు చేయడానికి అధికారులకు మనసెలా వచ్చిందని మండిపడ్డారు. అవమానాలు తట్టుకోలేకనే రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు. నిస్కారణంగా చేయని తప్పుకు రైతులను చిరుత కేసులో ఇరికిస్తే సహించేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ పోరాటం చేస్తామని ఈ సందర్భంగా మహిళా రైతు శ్రావణి తదితరులు అధికారుల తీరుపై మండిపడ్డారు. అధికారుల తీరుకు నిరసనగా మహిళా రైతులు చేపట్టిన ఆందోళన కలకలాన్ని రేపింది. చివరకు వీరిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. చిరుత కేసులో రైతులను ఇరికించడంపై ఫారెస్టు అధికారులను విచారించగా వారు మీడియాకు సమాదానం చెప్పకుండా కారుల్లో వెల్లిపోవడం విడ్డూరంగా ఉంది. చిరుత కేసులో రైతులపై అక్రమంగా కేసు నమోదు చేయడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి



## తపస్య పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

కలికిరి ఏప్రిల్ 18 మనం న్యూస్ :స్థానిక రెడ్డి వారి పల్లి లోని తపస్య పాఠశాలలో కరస్పాండెంట్ రామాంజనేయులు నాయుడు ఇంచార్జ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం 7 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ ముఖ్యఅతిథులుగా టిడిపి యువ నేత రెడ్డి వారి యోగేష్ రెడ్డి, సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణులు బాబు, పలమనేరు జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎం వెంకటరమణారెడ్డి రాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వాతి లు హాజరయ్యారు. సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పిల్లలకు విద్య తో పాటు క్రీడలలో నైపుణ్యం, నైతిక విలువలను నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఆర్సీపురంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర






**ప్రతి నెల 3వ శనివారము - స్వచ్ఛ దివస్ చేపడుదాం**

**ఈ వేస్ట్ పరికరాలను బహిరంగ ప్రదేశాలలో పారవేయకండి.**

**పరిసరాలను, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచుకుందాం.**

రామచంద్రపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాలలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ్ ఆంధ్రలో భాగంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఇందిరమ్మ, డిప్యూటీ తహసిల్దార్ అన్వర్ భాషా లు తెలిపారు. ఈ వేస్ట్ సేకరణపై గ్రామాలలో టాం టాం వేయాలని, ప్రచార సాధనాలు, గ్రామాలలో దేవాలయాల వద్ద ఉన్న సౌండ్ సర్వీసుల ద్వారా ముందస్తుగా ప్రజలకు తెలియపరచాలని గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య దృష్ట్యా గ్రామాల్లో ప్రజలు తమ గృహాలలో నిరుపయోగంగా ఉన్న ( ఈ వేస్ట్ ) ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువులను గ్రామాల్లో ఏర్పాటు చేసే ఈ వేస్ట్ స్టాల్స్ కు అందజేయాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా తమ కార్యాలయాలలో స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించి కార్యాలయాన్ని శుభ్రపరచాలన్నారు. ఈ వేస్ట్ ( నిరుపయోగమైన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులు.... వైర్లు, చార్జర్లు, పాడైపోయిన టీవీలు, ఫ్రిజ్లు, సెల్ ఫోన్లు, వాచ్లు, జంక్షన్ బాక్సులు, హెడ్సెట్లు, స్పీకర్లు వంటివి) పంచాయతీలలో వివిధ సంస్థల ద్వారా ఏర్పాటు చేసే ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలకు ప్రజలు అందజేసేటట్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ, మానవహారం,ప్రచార ర్యాలీలో నిర్వహించాలన్నారు. పనికిరాని ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ వస్తువులను ఎక్కడబడితే అక్కడ పడవేస్తే పర్యావరణం కాలుష్యం అవుతుంది, ప్రజారోగ్యం దెబ్బతింటుందనే ఉద్దేశంతో ఈ వేస్ట్ సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఏప్రిల్ మాసంలో ప్రతి గ్రామంలో అవగాహన సదస్సు, గ్రామసభలు ఏర్పాటు చేసి ఈ వేస్ట్ పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులను వారు ఆదేశించారు. ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలకు అందిన ఈ వేస్ట్ పరికరాలను మండల స్థాయిలో యూనిట్గా సేకరించి రీసైక్లింగ్ ఆథరైజింగ్ సెంటర్లకు అందజేయడానికి కృషి చేద్దాం అన్నారు.

## ఈ-వేస్ట్ ను ట్రిపుల్ ఆర్ సెంటర్ లో అందించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



నగరంలో ప్రతి ఇంటి వద్ద, దుకాణాల వద్ద ఉత్పత్తి అయిన ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వస్తువులు) ను రాయల్ నగర్ నందు ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ సెంటర్ నందు ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ప్రతి మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ తెలిపారు. ఈ నెల ఈ-వేస్ట్ నిర్వహణ, సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ-వేస్ట్ సేకరణ నగరంలోని న్యూ బాలాజి కాలని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఆర్ సెంటర్ వద్ద వద్ద ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు సేకరిస్తామని తెలిపారు. ఎలక్ట్రికల్ వస్తువులు అయిన కంప్యూటర్లు, బ్యాటరీలు, సెల్లులు, ఎలక్ట్రికల్ ఫోన్ తదితర వస్తువులు అన్ని ఆర్ఆర్ఆర్ సెంటర్ వద్ద ఇవ్వ వచ్చునని అన్నారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు పాత మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ - వేస్ట్ అంటే ఏంటి, ఏ ఏ వస్తువులు ఉంటాయి, వాటి సేకరణ, నిర్వహణపై శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద అవగాహన కల్పిస్తామని అన్నారు. నగరంలో సేకరించిన ఈ వ్యర్థాలను బెంగళూరు పంపి వందశాతం నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ లో ప్రజలు, విద్యార్థులు, దుకాణ దారులు పాల్గొని విజయవంతం చేయాలనే కోరారు.

# జిల్లా పర్యటన తిరుగుపయనమైన 16వ ఆర్థిక సంఘ





**చైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు సభ్యులకు సాదర వీడ్కోలు**

రేణిగుంట/తిరుపతి, ఏప్రిల్ 18,మనం న్యూస్: తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన అనంతర%శీ% శుక్రవారం ఉదయం ఢిల్లీ కి తిరుగు పయనమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డా. మనోజ్ పాండా, రిత్విక్ పాండే,కేకే మిశ్రా, అమృత, ఆదిత్య పంత్ తదితర సభ్యులతో కూడిన బృందానికి రేణిగుంట విమానాశ్రయం నందు సాదర వీడ్కోలు లభించింది.

ఆం.ప్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి ఎన్. మౌర్య, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత లైజన్ అధికారులు తదితరులు 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియ మరియు సభ్యులకు సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ అరవింద్ పనగారియా మరియు సభ్యులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, జిల్లా కలెక్టర్ లతో కలిసి ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ నందు తయారు చేయబడిన పెద్ద కలంకారి క్యాన్వాస్ ను అందించారు.అలాగే జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ వాటి ప్రాశస్త్యాన్ని జిల్లా కలెక్టర్ కమిషన్ కు వివరించారు.అంతకు మునుపు శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని 16వ ఆర్థిక కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు సుప్రభాత సేవలో సేవించుకుని దర్శించుకున్నారు.



## తిరుమల శ్రీవారి సేవలో పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

తిరుమల,ఏప్రిల్ 18,మనం న్యూస్: పుట్టిన రోజు సందర్భంగా కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మరియు కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం వేకువ జామున స్వామివారి అభిషేకం సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కళ్యాణ కట్టలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు




తిరుమల, ఏప్రిల్18,మనం న్యూస్:తిరుమల శ్రీవారికి భక్తులు తలనీలాలు సమర్పించే కళ్యాణ కట్ట, నందకం మినీ కళ్యాణ కట్టల్లో శుక్రవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ భక్తుల తలనీలాల సమర్పణను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలువురు భక్తులతో మాట్లాడుతూ టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలు బాగున్నాయని చైర్మన్ వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఒక ప్రాంతంలోని కళ్యాణకట్టలో రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు రద్దీ తక్కువగా ఉండే కళ్యాణకట్టకు భక్తులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చైర్మన్ సూచించారు.కళ్యాణకట్టను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా సేవాభావంతో విధులు నిర్వహించాలని ఉద్యోగులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, నరేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన

# పీఠాన్ని సందర్శించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్




తిరుమల,ఏప్రిల్18, మనం న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు మరియు కమిషన్ సభ్యులు గొండు సీతారాం,ఆదిలక్ష్మి త్రిపర్ణ, బత్తుల పద్మావతిలు, జంగం రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం తిరుమల ధర్మగిరిలోగల శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్ పర్సన్, సభ్యులు విద్యార్థులు, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులతో భేటీ అయ్యారు,ఈ సందర్భంగా వీరు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్యపై ఆరా తీసి, ఒత్తిడికి గురి చేయొద్దని తెలిపారు. వేదాధ్యయన, దివ్య ప్రబంధన అధ్యయన,ఆగమాధ్యాయన,పురోహిత్య అధ్యయన కోర్సుల విధి,విధానాలు అడిగి తెలుసుకున్నారు, వీరికి అందిస్తున్న భోజన,వసతి సదుపాయాలపై ఆరా తీశారు, ఆట స్థలంలో ఏ క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్నారు, ఋగ్వేద పండితులు మొదలుకొని శాస్త్ర పండిట్ వరకు మొత్తం 18 విభాగాల వరకు ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, ఆహారం, పరిశుభ్రత, రక్షణ విషయములో నిరంతరం పర్యవేక్షణ చేసి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్ పర్సన్,సభ్యులు సీతారాం,ఆదిలక్ష్మి త్రిపర్ణ,పద్మావతిలు మాట్లాడుతూ సందర్శనలో తాము గ్రహించిన వివిధ సమస్యలను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు,దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి నివేదిక రూపంలో అందించనున్నట్టు తెలిపారు. ఈ పర్యటనలో తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ లక్ష్మి తిరుపతి జిల్లా బాలల సంరక్షణ అధికారి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో రౌడీ షీటర్ దాడి.. మెకానిక్ మృతి






కుప్పం ఏప్రిల్ 18 మనం న్యూస్: కుప్పం- మునిసిపాలిటీ కి సంబంధించిగుడుపల్లె మార్గంలో రౌడీషీటర్ మూర్తి అలియాస్ రెమో కారులో మితిమీరిన వేగంతో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మెకానిక్ మహబూబ్ భాష అలియాస్ గిడ్డు బాయ్ (65) నెమ్మదిగా వెళ్లాలని సూచించారు.రౌడీషీటార్ మూర్తి అలియాస్ రెమో మరియు మెకానిక్ మహబూబ్ భాష అలియాస్ గిడ్డు బాయ్ మద్యం మత్తులో పరస్పర వాగ్వాదం ఆగ్రహానికి గురైన రౌడీషీటర్ కారు దిగి మెకానిక్ ఛాతిపై బలంగా కొట్టాడు.అపస్మారక స్థితిలోకి వెళ్లిన మహబూబ్ బాషామెకానిక్ మహబూబ్ భాష పిఈఎస్ ఆసుపత్రి కి స్థానికులుతరలించారుపిఈఎస్ ఆసుపత్రి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం తమిళనాడు కృష్ణగిరి ఆసుపత్రికి తరలింపుమార్గమధ్యంలో మహబూబ్ భాష మృతి చెందినాడుహార్ట్ పేషెంట్ కావడంతో మార్గమధ్యంలో మృతి చెందినమెకానిక్ మహబూబ్ భాష స్థానికులు ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

### మానవాళిని పాపము నుండి విముక్తి చేయడానికే..

# ప్రభువైన యేసు క్రీస్తు శిలువపై తన ప్రాణమును పెట్టాడు: బోధకులు సురేష్





(గంగాధర నెల్లూరు,ఏప్రిల్18,మనం న్యూస్):గంగాధర నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం క్రైస్తవులు, మొత్తానికి ఖచ్చితంగా భక్తులు గుడ్ ఫ్రైడే ఆరాధన క్రమాలను బోధకులు సురేష్ ఆధ్వర్యంలో ఆశీర్వాదంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు గ్రామాలలోని పుర వీధులలో తమ శిలువలను ఎత్తుకొని కీర్తనలు పాడుతూ.. దేవుని స్తుతించారు.ఈ సందర్భంగా జీడి నెల్లూరు మండల బోధకులు జయరాజ్ సురేష్ మాట్లాడుతూ.. మానవాళిని పాపం నుండి విముక్తి చేయడానికే ఏ పాపము చేయని పరిశుద్ధుడైన దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు అకారణంగా శిలువ వేయబడ్డారని అన్నారు. అనంతరం యేసుప్రభువు శిలువపై పలికిన 7 మాటలను ప్రత్యేకంగా ధ్యానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా.. మొదటి మాటగా తండ్రి మీరేమి చేయుచున్నారో.. వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని అన్నారు.. 2వ మాటగా.. నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా చెప్పుచున్నానని అన్నారు.. 3వ మాటగా.. తన తల్లియు, తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి.. అమ్మా ఇదిగో నీ కుమారుడని శిష్యుని చూపిస్తూ.. అన్నారు. 4వ మాటగా.. నా దేవా.. నా దేవా నన్నెందుకు చేయి విడిచితివని వేడారు. 5వ మాటగా.. దప్పికొనుచున్నానని అన్నారు.. 6వ మాటగా.. సమాప్తమైనదని చెప్పి తలవంచి తన ప్రాణమును అప్పగించెను.. 7వ మాటగా.. గొప్ప శబ్దముతో తండ్రీ నా ఆత్మను నీ చేతికి అప్పగించుకొనుచున్నానని.. ఆయన తన ప్రాణం విడిచెను.. అని బోధకులు సిలువ మాటలను ధ్యానించారు. ఈ సందర్భంగా 40 రోజులపాటు ఉపవాస దీక్షలో ఉన్న వారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్రన్, ఉపదేశకులు సగాయం, సంఘ పెద్దలు గుణ శేఖర్, భజన పెద్ద యోహాను, కోవిల్ పిళ్ళై గుణశేఖర్, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఏర్పాటు చేసిన అన్నదానంపై ప్రార్థనలు నిర్వహించారు.

### కంగుందిలో పార్టీ సంస్థ గత ఎన్నికల కార్యక్రమంలో

# ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం




కుప్పం ఏప్రిల్ 18 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి కంగుంది పంచాయతీలోజాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారిలి ఆదేశానుసారం కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. కుప్పం మండలం, కంగుంది పంచాయితీ మరియు అను బంధ కమిటీలు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు మరియు యూనిట్ కి సంబంధించిన ఎన్నికల ప్రక్రియ అబ్జర్వర్ల పర్యవేక్షణలో, అందరి ఏకాభిప్రాయంతో పూర్తి చేయడం జరిగింది పంచాయతీ పార్టీ అధ్యక్షులు గా షరీఫ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పార్టీ అధ్యక్షులు గా ఎన్నుకు న్నందుకు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కంగుంది పంచాయతీ సర్పంచ్ సంపూర్ణ ధన శేఖర్, వైస్ సర్పంచ్ వసంత తిరుపతి, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ,బూత్ ఇంచార్జి రాజేంద్ర మరియూ మండలానికి సంబంధించిన క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, పార్టీ ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

# వరసిద్ధుడి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మురళీమోహన్, జనార్ధన్



కాణిపాకం ఏప్రిల్ 18 మనం న్యూస్ కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని పలువురు ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న శాసనసభ్యుల కలికిరి మురళీమోహన్ గారికి" శాసనసభ్యుల దామరచర్ల జనార్ధన్ గారికి ఆలయ ఏఈవో రవీంద్రబాబు గారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం ఆలయ వేద ఆశీర్వాద మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ ఏఈవో రవీంద్ర బాబు స్వామి వారి పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల టిడిపి అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, మాజీ చైర్మన్ మణి నాయుడు, టిడపి నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప హాస్పిటల్ లో విజయవంతంగా గుండె శస్త్ర చికిత్స




తిరుపతి ఏప్రిల్ 18 మనం న్యూస్ : తిరుపతి సంకల్ప హాస్పిటల్ లో విజయవంతంగా అరుదైన గుండె కు సంబంధించి క్లిష్టమైన ఏటైపికల్ ఏంట్రియల్. ఫ్లస్టర్ కు కిష్టమైన శస్త్ర చికిత్స చేయడం జరిగిందని ఎలక్ట్రో ఫిజియాలజిస్ట్ నిపుణులు కార్డియాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీరామ్ తెలిపారు . ఈ సందర్భంగా సంకల్ప హాస్పిటల్ డాక్టర్ కే శ్రీరామ్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నుండి వచ్చిన 35 సంవత్సరముల యువకుడికి 2017 లో ఎంట్రియల్ సేప్టల్ డిఫెక్ట్ కి శస్త్ర చికిత్స ద్వారా మూసివేసిన గుండె గడపల్లో అసాధారణ వేగంతో నడిచే రక్తం యొక్క ఎటైపికల్ ఎంట్రియల్ క్లస్టర్ అనే గుండె సంబంధిత ప్రాబ్లం బయటపడిందని ఈ సమస్య కారణంగా గుండె అసాధారణంగా వేగంగా మరియు అనుమానంగా మార్చుతుంది ఈ సమస్య దీర్ఘకాలికంగా ఉండటం వలన గుండె యొక్క పనితీరును ప్రభావితం చేయవచ్చు ఈ సందర్భంలో సంకల్ప హాస్పిటల్ నిపుణులు డాక్టర్ కే శ్రీరామ్ ఈ పేషెంట్ ను తీసుకొని తిరుపతిలోనే మొట్టమొదటిసారిగా అత్యాధునిక 3%ల% మ్యాపింగ్ సాంకేతికను ఉపయోగించి ఈ చస్రా చికిత్సను ఆధునిక సాంకేతికను ఉపయోగించడం వలన ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించామని పేషెంట్ సంపూర్ణ ఆరోగ్యంతో డిస్చార్జ్ అయ్యారని తెలిపారు .ఈ శస్త్ర చికిత్సను ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా చేయడం జరిగిందని తెలిపారు ప్రస్తుత సంకల్ప హాస్పిటల్ తిరుపతిలో అత్యధిక పద్ధతిలో మెరుగైన వైద్య సేవలు చేస్తున్న వినియోగించుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు కుమార్ కార్డియాలజిస్ట్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనంతనాగ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బండ్ల సోమేశ్వర్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు .

# మెడికల్ విద్యార్థి నిండు ప్రాణాన్ని కాపాడిన ట్రైనీ ఐపిఎస్ బొడ్డు హేమంత్.



రామచంద్రాపురం : మండలంలోని పివిపురం సమీపంలో మామిడి తోటలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న ఓ మెడికల్ విద్యార్థి నిండు ప్రాణాన్ని ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ మరియు పోలీస్ సిబ్బంది కాపాడిన సంఘటన గురువారం రాత్రి 10 గంటలకు చోటుచేసుకుంది. నంద్యాల కు చెందిన ఓ విద్యార్థి తిరుపతిలోని ఎస్.వి మెడికల్ కళాశాలలో మూడో సంవత్సరం వైద్య విద్యను అభ్యసించేవాడు. గురువారం సాయంత్రం తిరుపతి నుంచి పివిపురం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న మామిడి తోటలో ఆత్మహత్య చేసుకుంటున్నానని తన స్నేహితులకు ఫోన్లో సమాచారం చెప్పడంతో..... వారు విద్యార్థి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్ సి పురం పోలీసులకు సమాచారాన్ని ఇవ్వడంతో ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ లొకేషన్ ట్రేస్ అవుట్ చేసి 20 నిమిషాలలో సంఘటన స్థలానికి చేరుకొని ఆ విద్యార్థి ప్రాణాలను కాపాడారు. ఆ విద్యార్థికి ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేసేలా ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. తిరుపతిలో ఆ విద్యార్థికి సంబంధించిన సమీప బంధువు ఉండడంతో అతన్ని పోలీస్ స్టేషన్కు పిలిపించి అతను స్వాధీనం చేసినట్లు ట్రైనీ ఐపీఎస్ తెలిపారు. ఆ విద్యార్థి, బంధువులు ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ కు ఆర్ సి పురం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహేష్, త్యాగరాజులు పాల్గొన్నారు.

# పాడి పశువుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపండి: డాక్టర్ ఏ రవికుమార్.

### నెన్నూరు ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన.



రామచంద్రాపురం: పాడి రైతులు వేసవిలో పశువుల సంరక్షణ కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎం రవి కుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని నెన్నూరు గ్రామంలో జాతీయ సాంఘిక సేవ పథకం క్రింద తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్నికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పశువులకు వడదెబ్బ తగలకుండా నీడ ఏర్పాటు చేయాలని, రోజుకు నాలుగైదు సార్లు నీరు త్రాగించాలన్నారు. పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు సలహాలు రైతులకు తెలియజేశారు. ఈ పశు వైద్య శిబిరంలో 200 పశువులకు సాధారణ చికిత్సలు, పిడిదులు, గోమారుల నివారణకు మందుల పిచికారి చేశారు. 75 పశువులకి గర్భకోస వ్యాధులకు చికిత్సలు 50 దూడలకు నట్టల నివారణ 10 పశువులలో శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం జయకిషోర్ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జానకిరామయ్య, ప్రొఫెసర్ వైకుంఠ రావు పశు వైద్య కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు, పశువైద్య సహాయకులు యుగంధర్, సోమశేఖర్, రాజశేఖర్, బాల చంద్ర , దామోదరం నెన్నూరు గ్రామ సర్పంచి అనసూయ, ఎంపీటీసీ సభ్యురాలు టి జ్ఞానమ్మ, ,పాడి రైతులు పాల్గొన్నారు.

